
# నవభూమి వరంగల్



అనుబంధం

11 ఏప్రిల్,2025 శుక్రవారం పేజీలు:7

www.epaper.navabhoomi.in


### రైతులు దళారులను నమ్మి

# మోసపోవద్దు

- మాజీ ఉపముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి
- తానేదార్ పల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం
- రైతులు సన్న బియ్యం సాగు ఎక్కువగా చేయాలి
- సన్న, దొడ్డు రకం కళ్ళాలు వేరుగా ఉండాలి




**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్ 10** ధాన్యం కొనుగోళ్లలో రైతులు దళారులను నమ్ముకుని, వారికి అమ్మి మోసపోవద్దని మాజీఉపముఖ్యమంత్రి ,ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి రైతులకు విజ్ఞప్తి చేశారు. గురువారం, జిల్లాలోని ఘనపూర్(స్టేషన్)నియోజకవర్గం తానేదార్ పల్లి గ్రామంలో శ్రీవేంకటేశ్వర గ్రామైఖ్య సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమాన్నిఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ)రోహిత్ సింగ్,ఘనపూర్ (స్టేషన్) మార్కెట్ కమిటీ ఛైర్మన్ లావణ్య రెడ్డిలతో కలిసి ముఖ్య అతిథిగా ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి పాల్గొని వేయింగ్ మెషీన్ను, తేమశాతాన్నిపరిశీలించి, కాంటా ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించారు. ఈసందర్భంగా ఘనపూర్(స్టేషన్) శాసన సభ్యులు మాట్లాడుతూ,జనవరి 26న రాష్ట్ర ప్రభుత్వం నాలుగు సంక్షేమ పథకాలను ప్రారంభించిందని, అందులో భాగంగానే ఈగ్రామానికి 109 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, అర్హులందరికీ రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలను అందించామని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లలో దొడ్డు రకం, సన్న రకం, ఎట్టి పరిస్థితుల్లోనూ కలపకూడదని, రెండింటి కళ్ళాలు వేరువేరుగా ఉండాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కేంద్రానికి రాగానే అదే రోజున మిల్లులకు తరలించాలని సూచించారు. గత ఖరీఫ్ సీజన్ లో జిల్లాలో 7698 మంది రైతులకు రూ.14 కోట్ల 39 లక్షల సన్న బియ్యం బోనస్ ఇవ్వడంజరిగిందన్నారు. అలాగే యాసంగికి కూడా రూ.500 బోనస్ ఇవ్వనుందని, సన్నాలకు రూ. 2320 మద్దతు ధరతో రూ. 500 బోనస్ అదనంగా అందిస్తోందన్నారు. సన్నాలకు బోనస్ ఎందుకు అంటే రైతులు సన్న బియ్యం సాగు ఎక్కువగా చేయాలనే ఉద్దేశంతోపెట్టుబడిని ఇస్తోందనిపేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ఈనియోజకవర్గంలో మొదటి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించుకున్నామని, ధాన్యం కొనుగోళ్లలో జిల్లా మూడో స్థానంలో ఉందని, రైతులు ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రల్లోనే మద్దతు ధరకు విక్రయించు కోవాలని, మధ్యవర్తులకు ఎవరూ కూడా అమ్మకూడదని,తేమ 17శాతంగాఉండాలని కోరారు. ధాన్యం కొనుగోళ్ల రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని, ఓపీఎంఎస్ లో ఎప్పటికప్పుడు వివరాలను నమోదు చేయాలని, తద్వారా రైతుల ఖాతాల్లోకి నగదు జమ అవుతుందని సూచించారు. ఈకార్యక్రమంలో ఆర్డీఓ వెంకన్న, డీఏఓ రామారావు నాయక్, డీఆర్డీఏ వసంత, డీఎం సీఎస్ హాతీరాం, ఏసీఎస్ఓ ఇర్ఫాన్ అహ్మద్ ఖాన్, గృహ నిర్మాణ పీడీ మాతృ నాయక్, ఎంపిడిఓ విజయ శ్రీ, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, డీటీ సీఎస్ లు శ్రీనివాస్, దేవా, ఆర్ఐ సతీష్, మహిళా సంఘాల సభ్యులు, రైతులు,పాల్గొన్నారు.

# రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం



### ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను

# వేగవంతం చేయాలి




**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్ 10** ఇందిరమ్మ ఇళ్లనిర్మాణ పనులనువేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. గురువారం, జిల్లాలోని ఘనపూర్ (స్టేషన్) నియోజక వర్గంలోని తహసీల్దార్ కార్యాలయ పరిధిలో నిర్మిస్తోన్న మోడల్ హౌస్ పనులు, అలాగే స్థానిక మండలంలోని తానేదార్ పల్లి గ్రామ పంచాయతీలో జరుగుతోన్న ఇందిరమ్మ ఇళ్ల బేస్మెంట్ నిర్మాణం పూర్తైన పనులను పర్య వేక్షించారు. ఈసందర్భంగా ఆయా లబ్ధి దారులతో మాట్లాడారు. భూమి పూజ ఎప్పుడు చేశారు? మొరం ఎక్కడ నుంచి తీసుకొచ్చారుఏఇసుకఉపయోగిస్తున్నారు? అని అడుగి తెలుసుకున్నారు. ఈమేరకు 15వతేదిన భూమిపూజచేశామని,మొరాన్ని స్థానికంగా తీసుకొచ్చామని, గోదావరి ఇసుకను ఉపయోగిస్తున్నామని కలెక్టర్కు లబ్ధిదారులు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈపథకం ద్వారానిరుపేదలసొంతింటికలను నేరవేరుస్తోందని పేర్కొన్నారు. మోడల్హౌస్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని, పైలెట్ ప్రాజెక్టుకిందఎంపికైన ఈగ్రామంలోఇందిరమ్మ ఇళ్లనిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అలాగే బేస్మెంట్ కట్టడం పూర్తైన వాటికి సంబంధించి ఇంటి బేస్మెంట్ చిత్రాలను తీసి యాప్లో నమోదు చేయాలని, తదుపరి నిర్మాణానికి రూ. లక్ష మంజూరు చేయాలని తెలిపారు. ఈపర్య వేక్షణలో కలెక్టర్ వెంట గృహ నిర్మాణ పీడీ మాతృ నాయక్, ఎంపిడిఓ విజయ శ్రీ, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# భూమి పూజ శంకుస్థాపన



# వరంగల్ ఎంపీ డా.కడియం కావ్యకు భారత ప్రధాని నరేంద్రమోదీ జన్మదిన శుభాకాంక్షలు

**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్ 10** వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పుట్టిన రోజు సందర్భంగా గురువారం భారత ప్రధాని నరేంద్రమోదీ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్యకు హృదయపూర్వక పుట్టిన రోజు శుభాకాంక్షలనుతెలియజేస్తున్నామని ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో సంతృప్తికరమైన జీవితాన్ని గడపాలని కోరుకుంటున్నామని ప్రధాన మంత్రి తెలిపారు.అమృత్ కాల్ యొక్క ఈయుగంలో వేగంగా అడుగులు వేస్తూ, అభివృద్ధి చెందిన, సంపన్నమైన, సమ్మిళిత భారతదేశాన్ని సృష్టించడానికి ప్రయత్నిస్తున్నామని.ఈదేశాన్ని మరింత ఉన్నత శిఖరాలకు చేర్చడంలో నిరంతర ప్రయత్నాలు కీలక పాత్ర పోషిస్తాయని విశ్వసిస్తున్నామన్నారు.జీవితం ఆనందం, శాంతి శ్రేయస్సుతో నిండి ఉండాలని కోరుకుంటూ మరోసారి పుట్టినరోజు శుభాకాంక్షలు అంటూ ప్రధాని నరేంద్రమోడీ వరంగల్ ఎంపీ డా.కడియం కావ్యకు విషెస్ తెలిపారు.దాంతో పాటు భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ కూడా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యకు పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలియ జేశారు.

# వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

### పాల్గొన్న సహకార జిల్లా అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, పిఎసీఎస్ డైరెక్టర్, పెద్ది కృష్ణమూర్తి గౌడ్లు



**పాలకుర్తి నవభూమి ఏప్రియల్ 10** జిల్లాలోని దేవరుప్పుల మండలకేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం జిల్లాసహకార అధికారి రాజేందర్ రెడ్డి,దేవరుప్పుల పిఏసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్లు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు.ఈకార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ సంతోష్,కో-ఆపరేటివ్ సొసైటి సీఈఓ కృష్ణమూర్తి,సిబ్బంది,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,రైతులు,తదితరులు పాల్గొన్నారు

# సన్న బియ్యం పంపిణీ వ్యవస్థను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**కాటారం,ఏప్రిల్ 10 నవభూమి:** కాటారం మండలం లోని కొత్తపల్లి రేషన్ దుకాణంలో గురువారం రోజున జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీలు నిర్వహించి,సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు.సన్న బియ్యం ఎలా ఉన్నాయి, బాగున్నాయా అని,సక్రమంగా పంపిణీ చేస్తున్నారా,మీరు తీసుకున్నారా అని,తీసుకున్న బియ్యం వండుకుని తింటారా అని,ఏం చేస్తారని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆహార భద్రతా కార్డు దారులను అడిగి తెలుసుకున్నారు.గురువారం రోజున జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని కొత్తపెల్లి గ్రామంలో చౌక ధరల దుకాణం ను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. రేషన్ కార్డు ద్వారా బియ్యం తీసుకున్న లబ్ధిదారు లతో కలెక్టర్ ముఖా ముఖి మాట్లాడారు.బియ్యం బాగున్నాయి వండుకొని తినండి ప్రభుత్వం పేద ప్రజల కోసం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టినట్లు కలెక్టర్ రాహుల్ శర్మ కార్డు దారులకు తెలిపారు.అనంతరం కాటారం మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు.కార్యాలయంలో సరిపోను సిబ్బంది లేరని ఖాళీలతో ఇబ్బందులు ఉన్నాయని ఎంపీడీవో బాబు కలెక్టర్ కు వివరించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశోక్ కుమార్,డిఎస్ఓ శ్రీనాథ్, కాటారం డిప్యూటీ తహసిల్దార్ రామ్మోహన్, ఎంపీడీవో బాబు,డీలర్ భారీ పాషా తదితరులు పాల్గొన్నారు.

### బీరప్ప గుడి నిర్మాణానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి

# భూమి పూజ శంకుస్థాపన

◆ **స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే,కడియం శ్రీహరి**



**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్ 10** లింగాల ఘనపూర్ మండలంలోని నెల్లుట్ల గ్రామంలో బీరప్పకామరతి అక్కమహంకాళి దేవాలయ నిర్మాణానికి గురువారం మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ఘనపూర్ ఎమ్మెల్యే కడియం.శ్రీహరి భూమి పూజతో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈసంద ర్భంగా ఎమ్మెల్యేకు నెల్లుట్ల గ్రామ కురుమ కులస్తులు సాంప్రదాయ పద్ధతిలో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ,నమ్మకానికి, విశ్వసానికి, కష్ట పడి పనిచేసే గుణానికి కురుమ కులస్తులు మారు పేరుగా నిలుస్తారన్నారు. నెల్లుట్ల గ్రామంలో అత్యంత భక్తి శ్రద్దలతో బీరప్ప గుడి నిర్మాణానికి భూమి పూజ చేసుకున్న సందర్భంగా కురుమ కులస్తులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.కురుమ కులస్తులు విద్యాపరంగా, రాజకీయంగా మరింత ఎదగాల్సిన అవసరం ఉందని, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో రాజకీయంగా ఎదగాలని, ప్రజలలో ఉంటూ ప్రజలకు సేవ చేయాలనే తపన ఉన్నవారిని తప్పకుండా ప్రోత్సహిస్తానని పేర్కొన్నారు. బీరప్ప గుడి పక్కనే కురుమ కులస్తులకు 20లక్షల రూపాయలతో కమ్యూనిటీ హాల్ మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఏడాది లోపు కమ్యూనిటీ హాల్ నిర్మించి అందిస్తానని హామీ ఇచ్చారు. కురుమ కులస్తులు రాజకీయాలు పక్కన పెట్టి అందరూ ఐక్యమత్యంగా ఉండాలని సూచించారు.ఈకార్యక్రమంలో కురుమ సంఘం జిల్లా, మండలస్థాయి



నాయకులు,స్థానికప్రజా ప్రతి నిధులు,నాయకులు కురుమ కులస్తులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

- ◆ రైతులు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది
- ◆ మాజీఉపముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే,కడియం.శ్రీహరి
- ◆ దేశంలోనే మొదటిసారి సన్న బియ్యం రాష్ట్రంలో పంపిణీ
- ◆ సన్న వడ్లకు ఎంఎస్పితో పాటు500 బోనస్





**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్10** రైతులు క్షేమంగా ఉండాలని రైతులకు గిట్టు బాటు ధర కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు 500రూపాయల బోనస్ అందిస్తుందని మాజీ ఉప ముఖ్య మంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కొనియాడారు.స్టేషన్ ఘనపూర్ మండలం తానేదార్ పల్లి గ్రామంలోఏర్పాటు చేసిన ఐ.కే.పీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్లతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతులకు రైతు భరోసా అందిస్తూ సన్న వడ్లకు మార్కెట్ ధరతో పాటు 500 రూపాయల బోనస్ను దేశంలోనే అందిస్తున్న ఏకైక తెలంగాణ రాష్ట్రమని తెలిపారు. రైతులకు నష్టం కలగ కుండా కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు చూసుకోవాలని అన్నారు.రెండురకాల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి దొడ్డు రకం, సన్న రకం వడ్లను వేరు వేరుగా కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం అమ్మిన రైతులకు రెండు, మూడు రోజులలో డబ్బులు జమ చేసేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే తెల్ల రేషన్ కార్డుదారులకు రేషన్ షాప్ల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తుందని, ఇందులో భాగంగానే సన్న వడ్లకు ప్రోత్సాహంఅందిస్తున్నట్లు తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళల ద్వారా నిర్వహించాలానే ఐ.కే.పీలకు కొనుగోలు కేంద్రాలను కేటాయించినట్లు





తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే అధికారుల దృష్టికి తీసుకువెళ్ళాని, రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకోవలని సూచించారు.ఈకార్యక్రమంలో జిల్లా అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దేవరాంపల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం





**కాటారం,ఏప్రిల్ 10 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం రేగులగూడెం గ్రామ పంచాయతీ లోని దేవరాంపల్లి అంగన్వాడీ కేంద్రంలో గురువారం రోజున అంగన్వాడీ టీచర్ యల్.కమలాదేవి ఆద్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు, గర్భిణీ మహిళలకు,బాలింతలకు పలు కార్య క్రమాలపై అవగాహన కల్పించారు.పరిశుభ్రత పై అవగాహన కల్పిస్తూ గ్రామంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.అనంతరం సమావేశం నిర్వహించి పరిశుభ్రత పై గర్భవతులకు, బాలంతలకు,విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.గర్భవతుల యొక్క బరువు,మొదటి 1000 రోజుల ప్రాముఖ్యతను,2 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న పిల్లల లో పెరుగుదల పర్యవేక్షణ,గర్భిణీ స్త్రీ తీసు కోవాల్సిన జాగ్రత్తలు,ఆహారపు అలవాట్లు కుటుంబ సభ్యులతో చర్చించి భర్తకు అవగాహన కల్పించారు.2 సంవత్సరం ల లోపు పిల్లలకు 80 శాతం మెదడు అభివృద్ధి జరుగుతుందని,ఆ వయసులో పిల్లలకు ఏది నేర్పించిన త్వరగా వస్తుందని తల్లిదండ్రులకు సూచించారు.ఇన్ ఫెక్షన్ రాకుండా ఉండాలంటే ప్రతీ ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని,అదే విధంగా వంట పాత్రలు,ఆహారం తీసుకునే పాత్రలు,ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,హ్యాండ్ వాష్ చేసుకోవాలని తెలియజేసారు.కిషోర బాలికలకు హిమోగ్లోబిన్ గురించి తెలియజేసారు.ఈ కార్యక్రమంలో దేవరాంపల్లి అంగన్వాడీ టీచర్ యల్.కమలాదేవి, విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామ ప్రజలు,గ్రూప్ సభ్యులు,కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్







**కాటారం,ఏప్రిల్ 10 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం లో గురువారం రోజున మంథని నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.వివరాల్లోకి వెళితే మండల కేంద్రం లోని గారెపల్లి లో కొద్ది రోజుల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించిన రంగు లక్ష్మీనారాయణ గారి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సాను భూతి తెలియజేసారు.అనంతరం వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అదే విధంగా నాలుగు రోజుల క్రిందట బయ్యారం క్రాస్ రోడ్ వద్ద కార్ యాక్సిడెంట్ లో మరణించిన బోల్ల ఉప్పలయ్య కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పాడు.అనంతరం వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం గుమ్మళ్లపల్లి గ్రామంలో ఇటీవల కాలంలో మృతి చెందిన చల్ల రాజు భాయి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.ఈ కార్య క్రమంలో కాటారం మండల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి జోడు శ్రీనివాస్,జిల్లా యువ నాయకుడు జక్కు రాకేష్,మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు జక్కు రాకేశ్, పంతకాని సదువలి,కొండగొర్ల వెంకటస్వామి,గాలి సదువలి,శ్రీ లక్మి చౌదరి,జక్కు శ్రావణ్ కుమార్,వంగల రాజేంద్రచారి,చీమల వంశీ, తైనేని సతీష్,గుండ్లపల్లి అశోక్,గంట శ్రావన్,జాడి శ్రీశైలం,జాగిరి మహేష్,పసుల శంకర్,గంట సమ్మయ్య,పాగే రజాకర్,అనుమల రమేష్,పోడేటి లింగయ్య,కొండా తిరుపతి,సంతోష్,రాజేంద్ర ప్రసాద్,మహేష్,వావిళ్ళ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

### అకాల వర్షంతో నష్టపోయిన రైతు కుటుంబాన్ని

# ప్రభుత్వం ఆదుకోవాలి

◆ మన్యసీమ పరిరక్షణసమితి డోలుదెబ్బ మండల అధ్యక్షుడు తాటినాగరాజు





**మంగపేట,ఏప్రిల్ 10(నవభూమి):** ములుగు జిల్లా మంగపేట మండలంలోని నరసింహ సాగర్ శనగకుంట మాల్లూరు మోట్లగూడెం తిమ్మంపేట నరేంద్రరావుపేట గ్రామాల రైతులు వడగండ్ల వర్షానికి నష్టపోయారు మోట్లగూడెం గ్రామానికి చెందిన యాలం నరసింహారావు అనే గిరిజన రైతు వడగండ్ల వర్షం కారణంగా వరి పంట నేల రాలిందని మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నారు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన ప్రతి రైతు కుటుంబాన్ని ఎకరానికి 60 వేల రూపాయలు ఇవ్వాలని తాటి నాగరాజు డిమాండ్ చేశారు.మన్యసీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ మండల కమిటీ సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా మన్యసీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ మంగపేట మండల అధ్యక్షుడు తాటి నాగరాజు మాట్లాడుతూ ఇటీవల కురిసిన అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు, రైతులు పెట్టుబడి పెట్టి పంట చేతికి వచ్చే సమయంలో అకాల వర్షం కురవడం వల్ల ఎకరానికి 60 వేల వరకు నష్టపోయారని వాపోయారు దీంతోపాటు మామిడి, మిర్చి బొప్పాయి అరటి రైతులు ఎక్కువగా నష్టపోయారని అన్నారు జిల్లా వ్యాప్తంగా 9100 ఎకరాలలో పంట నష్టం జరిగినట్లు వ్యవసాయ శాఖ అధికారులు నివేదిక ఇచ్చారని, పంటను బట్టి నష్టపరిహారం అందే విధంగా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకోవాలని కోరారు ఈదురుగాలి వర్షానికి దెబ్బతిన్న రేకుల ఇండ్లకు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి అని అన్నారు.కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం అమ్ముకోవడానికి వచ్చే రైతులకు అన్ని రకాల వసతులు కల్పించాలన్నారు అకాల వర్షం కురిస్తే పంటను కాపాడుకోవడానికి టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మన్యసీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ మంగపేట మండల అధ్యక్షుడు తాటి నాగరాజు, తోలేం సుధాకర్, అన్నెబోయిన సమ్మయ్య, తోలేం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నివీర్ ఆన్లైన్ కామన్ ఎంట్రన్స్ పరీక్ష దరఖాస్తు గడువు పొడిగింపు

### జిల్లా ఉపాధి కల్పన అధికారిణి, పి.సాహితీ



**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్ 10** అగ్నివీర్ ఆన్లైన్ కామన్ ఎంట్రెన్స్ పరీక్ష దరఖాస్తు గడువును పొడగి%శీ%చినట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారిణి పి.సాహితీ తెలిపారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ,భారత సైన్యంలో అన్ని కేటగిరీలలో జూనియర్ కమిషన్ ఆఫీసర్లు, ఇతర హెూదాల నియామకం కోసం వెలువ రించిన ఆన్లైన్ కామన్ ఎంట్రెన్స్ పరీక్షకు దరఖాస్తు గడువు మార్చి12 నుండి ఏప్రిల్ 25వ తేదీ వరకు పెంచినందున అర్హత ఆసక్తిగల నిరుద్యోగ యువకులు తమ విద్యార్హత సర్టిఫికెట్లతో ఆన్లైన్లో. డబ్ల్యు డబ్ల్యూ డబ్ల్యూ.జాయిన్ ఇండియన్ ఆర్మీ. ఎన్ఐసీ.ఇన్లో నమోదుచేసుకునిఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### అంబేద్కర్ అందరివాడు

## బహుజన కవి సమ్మేళనం



**జనగామ నవభూమి.ప్రతినిధి ఏప్రిల్ 10** మహాత్మాజ్యోతిరావుపూలే,భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్, భారత మాజీఉపప్రధాని,సమతావాది డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ మహనీయుల జయంతి ఉత్సవాలు సందర్భంగా అంబేద్కర్ అందరి వాడు అనే శీర్షికతో బహుజనకవిసమ్మేళనం నిర్వహిస్తున్నట్లు దళిత రత్న, దళిత యువ రత్న,అంబేద్కర్ సేవా పురస్కార గ్రహీత, తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం,జిల్లా అధ్యక్షులు కన్నారపు శివశంకర్ గురువారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,శుక్రవారం సాయంత్రం6గంటలకుపట్టణంలోనిస్కాలర్స్ గ్రామర్ స్కూల్లో తెలంగాణరాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కమిటీ, సాదిక్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈకార్య క్రమం జరుగుతుందన్నారు.జిల్లారచయితల సంఘం, కవులు,కళాకారుల.ఐక్య వేదిక, కవి హృదయం సాహిత్య వేదిక, శ్రీ శ్రీ కళా వేదిక సమన్వయం జరిగే కవి సమ్మేళనంలో 30 మందికి పైగా కవులు,కవయిత్రులు పాల్గొంటారని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శివశంకర్ కోరారు.

# మహాత్మా గాంధీ, బీఆర్ అంబేద్కర్, రాజ్యాంగాన్ని గౌరవించుకుందాం

## కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడవళి







**మహాముత్తారం ఏప్రిల్ 10 నవభూమి:** మహాముత్తారం మండలంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడవళి ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ అభియాన్ కార్యక్రమం నిమ్మగూడెం, యామాన్పల్లి, దొబ్బలపాడు, దౌత్ పల్లి గ్రామాల్లో నిర్వహించారు. పార్టీ కార్యకర్తలు గ్రామ వీధుల్లో తిరుగుతూ జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ అభియాన్ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ... ఏఐసీసీ మరియు టీపీసీసీ ఆదేశాల మేరకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సూచనతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళుతున్నమన్నారు. మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, రాజ్యాంగాన్ని గౌరవించడం, కాపాడుకోవడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంట దేవేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు లింగమల్ల శారద, మండల మహిళా అధ్యక్షురాలు ధరంసోత్ సుజాత, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపిటిసిలు, సర్పంచులు,ఉప సర్పంచులు, యువజన నాయకులు,మహిళలు,వివిధప్రజా ప్రతినిధులు,పార్టీకార్యకర్తలు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో పంట నష్టం.. 'గిరిజన రైతు' ఆత్మహత్యాయత్నం



**మంగపేట,ఏప్రిల్ 10(నవభూమి):** వడగళ్ల వాన రైతు యాలం నరసింహారావు (45) ఉసురు తీసింది. సోమవారం రాత్రి మండలంలోని నర్సింహసాగర్, మొట్లగూడెం, మల్లూరు, కొత్త మల్లూరు గ్రామాల్లో భారీగా కురిసిన వడగళ్ల వానకు రైతులు తీవ్రంగా నష్టపోయిన విషయం తెలిసిందే. మల్లూరు పంచాయతీ మొట్లగూడెంకు చెందిన యాలం నర్సింహారావు తనకున్న 5 ఎకరాల స్వంత భూమితో పాటు 15 యకరాలను కౌలుకు తీసుకుని మొట్లగూడెం, శనిగ కుంట రోడ్డు, నర్సింహా సాగర్ రోడ్డులో వరి, మిర్చీ, మొక్క జొన్ పంటలను సాగు చేస్తున్నాడు. మరో రెండు మూడు రోజుల్లో కోత కోయాల్సిన వరి, కోత దశలో ఉన్న మిర్చీ, ఇరుపు దశలో మొక్కజొన్న పంటలు సోమవారం కురిసిన అకాల వడగళ్ల వానకు పంట మొత్తం నేలరాలి తీవ్రంగా నష్టం జరిగింది.మంగళవారం పంటలను పరిశీలించేందుకు వచ్చిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, తహశీల్దార్, ఎంపీడీవోలతో పాటు అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులకు తనగోడు చెప్పి వాపోయిన నర్సింహారావు తనను ఎట్లాగైనా ఆదుకోవాలని వేడుకున్నాడు. రైతు గోడు విన్న అధికారులు ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. పంట కోసం చేసిన అప్పులను ఊహించుకున్న నర్సింహారావు వరి చేనులోకి వెళ్లి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. గమనించిన గ్రామస్తులు, బంధువులు వెంటనే ప్రైవేటు వాహనంలో మండల కేంద్రంలోని ఆసుపత్రికి తరలించి ప్రాథమిక వైద్యం అందించారు. అక్కడ నుండి 108 లో ఏటూరునాగారం సామాజిక ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం కోసం వరంగల్ తరలించారు. రైతు నర్సింహారావు పరిస్థితి విషమంగా ఉందని భార్య లక్ష్మి, కొడుకు కళ్యాణ్, కూతురు కవిత, కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలో అందరితో కలిసి మెలిసి తిరిగే నరసింహారావు పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడ్డట్లు తెలుసుకుని దిగ్భ్రాంతికి లోనయ్యారు

# ప్రపంచ అందాల పోటీలను రద్దు చేయాలి

## ◆ తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధికార ప్రతినిధి ఆకుల లలిత డిమాండ్



**కాటారం,ఏప్రిల్ 10 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ ప్రభుత్వం హైద్రాబాద్ లో మే 7 నుండి 31 వరకు నిర్వహిస్తున్న ప్రపంచ సుందరి (మిస్ వరల్డ్) పోటీలను రద్దు చేయాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధికార ప్రతినిధి ఆకుల లలిత డిమాండ్ చేశారు.గురువారం రోజున మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. తెలంగాణలో చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమల,రంగవల్లి,స్వర్ణక్క,బెల్లి లలిత లాంటి వీరనారి మణులకు పుట్టినిల్లు అని అన్నారు. ఎంతో పోరాట చరిత గల తెలంగాణలో ఈ అందాల పోటీలను మహిళ లోకం అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.కార్పొరేట్ సంస్థల నుండి పెట్టు బడుల కోసం తెలంగాణ ప్రభుత్వం ఆడవాళ్ళ అందాలను ఎగర వేయడం శోచనీయం అన్నారు. మహిళలు నిత్యం అత్యాచార హత్యలకు బలవు తున్న తెలంగాణ రాష్ట్రంలో ఇలాంటి అందాల పోటీలు నిర్వహించడం తగదన్నారు.కనీస ఉపాధి కరువైన పేద మహిళలు కుటుంబాలను పోషించే బాధ్యత తీసుకుని రెస్టారెంట్లు,మద్యం బార్ల లో రాత్రి వేళలో పని చెయ్యడానికి సిద్ధపడుతున్నారు అని పేర్కొన్నారు.పనిచేసే ఆ ప్రదేశాలలో అన్ని రకాల వేదింపులు,అత్యాచార హత్యలు జరుగు తున్నాయని, కూటికి లేని నిరుపేద మహిళల్లో కూడా అందం పట్ల శ్రద్ధను పెంచి వారీ చేత కాస్మోటిక్స్,పౌడర్లు,మేకప్ సామాన్లుకొనిపించాలని చూస్తున్నారని అన్నారు.పురుషుల శ్రమ మద్యం పాలైతే,మహిళల శ్రమ సౌందర్యం సరుకుల పాలు చేస్తున్నారన్నారు.ఇక మహిళల్లో అందగత్తెలు, అనాకరులు అనే విభజన పెంచి మహిళలలో ఆత్మన్యూనత భావాన్ని పెంచే కుట్రలుచేస్తున్నారని ఆరోపించారు.ఈ న్యూనత భవానికి లోనైన మహిళలు తమ కూలి డబ్బుల్ని వీళ్ల వ్యాపారాల్లో తగలేసే కుట్రలు పన్నుతున్నారని,అందమైన మహిళలకు కొన్ని ప్రమాణాలు నిర్ణయించి ఒకరిద్దరు సంపన్న వర్గాల మహిళల్ని అందాల సుందరి పేరుతో ఎంచుకుని ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం చేస్తారు అని అన్నారు.అలాంటి ప్రమాణాలకు తగని 90 శాతం మహిళల్ని అంద వికారులుగా ముద్ర వేస్తూ మానసిక క్షోభకు గురి చేస్తారని,మీరు కూడా అందంగా ఉండాలంటే మా కాస్మోటిక్స్ వాడాలని పెద్ద ఎత్తున ప్రచారాలు చేస్తారని వీళ్ల ప్రభావానికి లోనైన పురుషులు ఇవే ప్రమాణాలతో మహిళల అందాలను కొలవ డానికి సిద్ధపడతారు అని పేర్కొన్నారు.పెళ్లి చూపుల్లో కూర్చున్న మహిళల్ని వాళ్ళ చూపుల తోటే ఆమె అందాన్ని కొలిచి అన్యాయంగా తిరస్కరిస్తారని, ఆమె అందంగా లేదని ముద్ర వేస్తారు అని అన్నారు.అలా అనేక మంది చేత తిరస్కరించబడి, పెళ్లికి అర్హత లేని మహిళగా ముద్రవేస్తుంది ఈ సమాజం. ప్రేమ,పెళ్లి,సంసారానికి కూడా అందమే ప్రధాన అర్హతగా నిర్ణయించి మహిళల్ని అనర్హు లుగా ముద్ర వేస్తుంది ఈ సమాజం.ఈ ముద్రల నుండి బయట పడడానికి మహిళలు అని వార్యంగా కాస్మోటిక్స్ వాడడానికి పూనుకుంటారు. బ్యూటీ పార్లర్ చుట్టూ తిరుగుతూ లక్షల రూపాయలు దారపోస్తారు.అందం పెరగ లేదనే న్యూనత భావంతో మానసికంగా కుంగిపోయి అనారోగ్యం పాలవుతారు.నాసి రకం క్రీములను వాడడం ద్వారా తీవ్రమైన చర్మ వ్యాధుల బారిన పడుతున్నారు.బరువు తగ్గి నాజూకుగా కనిపించడం కోసం ఏవేవో పౌడర్లు తాగుతూ అనారోగ్యాల పాలై చివరికి ప్రాణాలు కోల్పోయిన వాళ్ళు లెక్కలేనంత మంది ఉన్నారు.140 దేశాల కు చెందిన మహిళలు మిస్ వరల్డ్ అందాల పోటీ లలో పాల్గొన్ దానికి తెలంగాణ రాష్ట్రానికి వస్తున్నారు.అంతర్జాతీయ స్థాయిలో జరిగే ఈ పోటీల వల్ల మన తెలంగాణ సంస్కృతి విధ్వంసం అయ్యే ప్రమాదం ఉన్నది.టూరిజం పేరు మీద ఇక్కడ విచ్చల విడిగా మద్యం అమ్మకాలు జరుపుతారు.వినోదాల పేరుతో హద్దు పద్దు లేకుండా పబ్బులు,క్లబ్బులు తెరిచి విష సంస్కృతి ని పెంచుతూ యువతను పెడ దారి పట్టించే ప్రమాదం ఉన్నది.మహిళలను అంగడి సరుకు లాగామార్చే వ్యాపార,వాణిజ్య లకు తోడు, ప్రభుత్వం సైతం మహిళల అందాల పై వ్యాపార ధోరణి అవలంభించడం సిగ్గుచేటు అన్నారు. చాకలి ఐలమ్మ పేరు యూనివర్సిటీకి మహాలక్ష్మి లాంటి పథకం మహిళలకు ప్రవేశపెట్టిన ప్రభుత్వం అందాల పోటీలకు అథిత్యం ఇవ్వడం మహిళల ఆత్మ గౌరవన్నీ కించ పరచడమే అన్నారు.ప్రపంచ అందాల పోటీలను రద్దుచేయాలనీ తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఆకుల లలిత డిమాండ్ చేశారు.

# పేదల కోసమే రాష్ట్ర ప్రభుత్వం

## ◆ మాజీఉపముఖ్యమంత్రి,ఘనపూర్(స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి

**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్ 10** పేదల కోసమే రాష్ట్ర ప్రభుత్వమ.ని మాజీ ఉపముఖ్యమంత్రి ఘనపూర్(స్టేషన్) శాసన సభ్యులు కడియం శ్రీహరి పేర్కొన్నారు.గురువారం, జిల్లాలోని ఘనపూర్ (స్టేషన్) మున్సిపాలిటీ పరిధిలోని రైతు వేదికలో లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈకార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్,ఘనపూర్ (స్టేషన్) మార్కెట్ కమిటీ ఛైర్మన్ లావణ్య రెడ్డిలతో కలిసి ముఖ్య అతిథిగా ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి పాల్గొని వివిధ గ్రామాలకు చెందిన అర్హులైన (74) మంది లబ్ధిదారులకు 74 లక్షల రూపాయల విలువ చేసే కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు మాట్లాడుతూ,.పేదింటి ఆడపిల్లలకు కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకం ఒక వరమన్నారు. పేదలకు సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని, ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు, అందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు భరోసా, రైతురుణమాఫీ, ఇందిరమ్మఆత్మీయభరోసా, ఇందిరమ్మ ఇళ్ల వంటి సంక్షేమ పథకాలను అందిస్తోందని తెలిపారు.ఈకళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలతో పేదింటి ఆడ పిల్లల పెళ్లి కోసం ఆర్థిక సహాయం కింద రూ. 1,00,116 ఇస్తోందని పేర్కొన్నారు.ఉగాది రోజున ముఖ్యమంత్రి ఆహార భద్రత కార్డు దారులకు సన్న బియ్యం పంపిణీని కూడా ప్రారంభించారని గుర్తుచేశారు.పేదలుకడుపు నిండా తినాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు, లబ్ధిదారులు ఈపథకాన్ని జాగ్రత్తగా సద్వినియోగించు కోవాలని, ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూడా ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నామని వెల్లడించారు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని కొత్తగాప్రారంభించిందని,నిరుద్యోగ యువతీ,యువకులు ఆర్థికస్థితిని మెరుగు పరుచుకోవాలని,ఈనెల14వరకు దరఖాస్తు చేసుకోవచ్చని, ఈఅవకాశాన్ని ఆసక్తి గల వారు వినియోగించుకోవాలని కోరారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ,.రాష్ట్ర ప్రభుత్వం ఎంతోప్రతిష్టాత్మకంగాఈపథకాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు. పెళ్లైన పేదింటి ఆడపిల్లలు ప్రభుత్వం అందించే ఈ ఆర్థిక సహాయాన్ని సరైన రీతిలో ఉపయోగించుకోవాలని తెలిపారు.ఈకార్యక్రమంలో ఆర్డీఓ వెంకన్న, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఆర్ఐ సతీష్, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.







# కౌలు రైతులకు, పట్టాదారు పాసుపుస్తకం లేని రైతులకు భరోసా కల్పించాలి



**మంగపేట,ఏప్రిల్ 10(నవభూమి):** ఇటీవల కురిసిన వడగండ్ల వానతో మండల కేంద్రంలో నరసింహ సాగర్ గ్రామ రైతులు తీవ్రంగా నష్టపోయారని స్థానిక బిజెపి నాయకులు ఎమ్మార్వో ని కలిసి వినతిపత్రం అందించారు, వారు మాట్లాడుతూ పంటలు సాగు చేసిన వారిలో ఎక్కువ శాతం కౌలు రైతులు ఉన్నారని పంటలు నష్టపోయిన రైతులకు ఒక్క ఎకరాకు పదివేల రూపాయల చొప్పున పంట నష్ట పరిహారం ఇస్తామని జిల్లా కలెక్టర్ చెప్పడం జరిగింది, కానీ కౌలు రైతులకు ఎలాంటి గుర్తింపు కార్డు లేకపోవడంతో తమను ప్రభుత్వమే ఆదుకోవాలని కౌలు రైతులు కోరుతున్నారు, భూ యజమానులకు ముందుగానే కౌలు పైసలు చెల్లించి పంటలు సాగు చేసి ఇప్పుడు పరిహారాన్ని కూడా భూ యజమానులకు చెల్లిస్తే ఎలా అని వాపోతున్నారు, గ్రామాల వారిగా వ్యవసాయ శాఖ సిబ్బందితో సర్వే చేయించి కౌలు రైతుల వివరాలను సేకరించి వారికే పరిహారం చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు కోరారు, పట్టాదారు పాస్ పుస్తకం లేని చిన్న సన్న కారు రైతులకు కూడా న్యాయం జరిగేలా చూడాలని ఎన్నికల ముందు కాంగ్రెస్ కౌలు రైతులకు రైతు భరోసా ఇస్తానని మోసం చేసిందని కౌలు రైతుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని వారు ఆ లేఖలో పేర్కొన్నారు, కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బొల్లి సాంబయ్య, నిడదవోలు శ్రీనివాస్, సోషల్ మీడియా ఛార్జ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు మహాత్మా జ్యోతిభా పూలే జయంతి ఉత్సవ వేడుకలు

## జిల్లా బీసీ సంక్షేమ అధికారి,బి రవీందర్

**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్10** నేడు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోమహాత్మా జ్యోతిభా పూలే 199వజయంతి పురస్కరించుకుని శుక్రవారం ఉదయం 10 గంటలకు కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశం హాల్లో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించ నున్నట్లు బీసీ సంక్షేమ అధికారి రవీందర్ తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లాకలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఉత్సవ వేడుకలకుహాజరుకానున్నారనిఅధికారులు, ప్రజాప్రతినిధులు ,వివిధ సంఘాల నాయకులు సకాలంలో పాల్గొని విజయ వంతం చేయాలని జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి రవీందర్ కోరారు.

# జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక



**మహాముత్తారం ఏప్రిల్ 10 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక కావడం జరిగింది. ఉద్యోగ, గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయుల ,కార్మిక మరియు పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం టీఎన్జీవో అధ్యక్షులు బూరుగు రవి అధ్యక్షతన టీఎన్జీవో భవన్లో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్రంలోని 257 ఉద్యోగ సంఘాలకు సంబంధించిన తెలంగాణ ఉద్యోగుల గెజిటెడ్ అధికారుల ,ఉపాధ్యాయుల ,కార్మికుల మరియు పెన్షనర్స్ రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన జేఏసీ చైర్మన్ గా బూరుగు రవి, కో చైర్మన్ గా డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐత తిరుపతి, జేఏసీ జిల్లా కార్యదర్శిగా డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పోరెడ్డి రమణారెడ్డి ఎన్నికయ్యారు.

## వేల్పుల నాగరాజుకు ప్రభుత్వమే వైద్య ఖర్చులతో

# మెరుగైన వైద్యం అందించాలి

- ఎంపీడీవో కార్యాలయంలో బైఠాయించిన గ్రామపంచాయతీ కార్మికుల ధర్నా
- నాగరాజు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆందోళనలు చేపడతాం
- సిఐటియు జిల్లా అధ్యక్షులు రాపర్తి.రాజు




**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్ 10 రఘునాథపల్లి:** మండలంలోని మేకల గట్టు గ్రామపంచాయతీలో వీధి స్తంభాలకు లైట్లు వేస్తుండగా విద్యుత్ షాక్ గురైనాడు. ప్రమాదకర పరిస్థితులలో వైద్య చికిత్స చేయించుకుంటున్న వేల్పుల నాగరాజుకు ప్రభుత్వమే వైద్యఖర్చులు భరించి మెరుగైన వైద్యంఅందించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవ అధ్యక్షులు రాపర్తి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని పంచాయతీ కార్మికులు ఎంపీడీవో కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున బైఠాయించి ధర్నా కార్యక్రమం చేపట్టారు నాగరాజు కుటుంబానికి న్యాయం చేయాలని మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు ధర్నా వద్దకు వచ్చిన ఎంపీడీవో శ్రీనివాస్కి వినతి పత్రం అందించి స్పష్టమైన హామీ ఇచ్చేంతవరకు ఎంపీడీవో కార్యాలయాన్ని వదిలిపెట్టి పోయే ప్రసక్తే లేదని తేల్చిచెప్పడంజరిగిందిఈసందర్భంగా ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా మల్టీ అధ్యక్షులు రాపర్తి రాజు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో గత టీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకోవాల్సిన మల్టీపర్పస్ వర్కర్ విధానం గ్రామపంచాయతీ కార్మికుల ప్రాణాలకు చెలగాటంగా మారిందని తీవ్రంగా మండి పడ్డారు. కారోబార్ గా పనిచేస్తున్న వేల్పుల నాగరాజును మల్టీ పర్పస్ వర్కర్ కాబట్టి పంచాయతీకార్యదర్శి చెప్పిన కూడా ఏపని అయినా చేయాలని ఒత్తిడి చేయడం జరిగిందన్నారు గ్రామంలో స్తంభం వీధిలైట్లు వేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్కు గురై తీవ్రంగా గాయపడ్డాడని దీనికి సంబంధిత అధికారులు ప్రభుత్వ%శీ% బాధ్యత వహించాలని అన్నారు ప్రమాదానికి గురైతే కార్మికుడిదే తప్పని వైద్య ఖర్చులు వారి కుటుంబమే పెట్టుకోవాలని ప్రభుత్వం ఇవ్వదని అత్యంత నీచంగా నిర్లక్ష్యంగా సంబంధిత డిపార్ట్మెంట్ నుండి మాట్లాడడం ఇది మంచి పద్ధతి కాదని సిఐటియు సహించమని హెచ్చరించారు. పర్మినెంట్ వారికే అన్ని వర్తిస్తాయని వీళ్ళు పర్మినెంట్ కాదని చెప్పేసి గ్రామపంచాయతీ కార్మికులను చులకనగా చూడడం తగదన్నారు. వేల్పుల నాగరాజు కార్పోరేట్ ఆసుపత్రిలో బతికించడం కోసం కుటుంబం నిరుపేదలైనప్పటికీ తోచిన మేరకు అప్పులు చేసి వైద్యం చేయించుతుందని వారికి పూర్తి స్థాయిలో వైద్యం చేయించే స్తోమత లేక పోవడంతో తీవ్ర మనోవేదనకు ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు జిల్లా పంచాయతీరాజ్ అధికారి దృష్టికి తీసుకెళ్లిన పంచాయతీ కార్మికులు ప్రమాదం గురైతే మాకెందుకులే అనే పద్ధతుల్లో వారి ధోరణి కనబడుతుందని ఈపద్ధతి అధికారులలో ఉండకూడదని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దుచేసి పంచాయతీ కార్మికుల ప్రాణాలకు భద్రత కల్పించాలని వారిని ప్రమాద బీమా ఎక్స్గ్రేషియా చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు నాగరాజు కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు సిఐటియు ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడుతామని హెచ్చ రించారు. ఈకార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ పొదల నాగరాజు గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు ఉమ్మగొని రాజేష్ వ్యవసాయ కారణంగా సంఘం జిల్లా అధ్యక్షుడు గంగాపురం మహేందర్ కార్మికులనుఉద్దేశించి మాట్లాడారు. ఈకార్య క్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ మండలనాయకులు రాపోలు రాజ్ కుమార్, %దీ% సత్య నారాయణ, కొయ్యడ బిక్షపతి, నల్లా రాజన్న,అజ్మత్,ప్రభాకర్, నీలం మధు ,యాదలక్ష్మి, రేణుక మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల నుండి పెద్ద సంఖ్యలో గ్రామపంచాయతీల సిబ్బంది పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**కాటారం,ఏప్రిల్ 10 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ వికాస పథకం సద్వినియోగం చేసు కోవాలని ఈ నెల 14 వ తేదీతో ప్రక్రియ ముగుస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం రోజున కాటారం ఎంపిడిఓ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు వివరాలు తప్పని సరిగా రిజిస్టర్ లో నమోదు చేసి,దరఖాస్తు దారునికి రశీదు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి ఆన్లైన్,ఆఫ్ లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరణ పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు తీసుకోవడానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ ను పరిశీలించారు. పథక యూనిట్లు వివరాల ఫ్లెక్సీ ఏర్పాటుతో హెల్ప్ డెస్క్ ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని ఎంపిడిఓ ను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా భూపాలపల్లి మున్సిపల్ కార్యాలయం,అన్ని ఎంపిడిఓ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లలో నేరుగా దరఖాస్తులు కూడా ఇవ్వచ్చని తెలిపారు. దరఖాస్తు లు ఉచితంగా ఇవ్వ బడతాయని తెలిపారు. దరఖాస్తు దారులు ఆధార్,రేషన్ కార్డ్ లేదా ఆదాయ ధృవీకరణ పత్రం,కుల ధృవీకరణ పత్రం తో కలిపి దరఖాస్తు చేసు కోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి దరఖాస్తు ను రిజిస్టర్ లో నమోదు చేసి తప్పనిసరిగా రశీదు ఇవ్వాలని ఆదేశించారు. ఆన్లైన్ చేసిన దరఖాస్తు దారుని నుండి దరఖాస్తు తీసుకుని భద్ర పరచాలని సూచించారు. దరఖాస్తులు జాగ్రత్తగా భద్ర పరచాలని ఏ ఒక్కటి మిస్ కావద్దని తెలిపారు. ఇప్పటి వరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి,వాటి వివరాలను అడిగి తెలుసు కున్నారు. ఒక్కొక్క సామాజిక వర్గానికి విడివిడిగా రిజిస్టర్ లో వివరాలు నమోదు చేసి దరఖాస్తు దారులకు రశీదు ఇవ్వాలని స్పష్టం చేశారు. రాజీవ్ యువ వికాసం పథకంలో 50 వేల నుంచి 4 లక్షల రూపాయలు వరకు సబ్సిడీ యూనిట్లు ఏర్పాటుకు అవకాశం ఉందని తెలిపారు. ఈ నెల 14 వ తేదీ వరకు మాత్రమే దరఖాస్తు చేసేందుకు అవకాశం ఉన్నందున విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. వ్యవసాయేతర యూనిట్లకు 21 నుంచి 55 సంవత్సరాలు,వ్యవసాయ యూనిట్లకు 21 నుండి 60 సంవత్సరాల వయసున్న వారు అర్హులని తెలిపారు. ఎంపిడిఓ కార్యాలయంలో సిబ్బంది కొరత ఉన్నట్లు గమనించిన జిల్లా కలెక్టర్ సిబ్బంది ఖాళీల వివరాలు అంద చేయాలని ఎంపిడివో ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్,ఎంపిడిఓ అద్దూరి బాబు,డిటి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# నిరు పేదలు రైతుల ఆర్థిక ప్రగతిని

## పెంచుకునేందుకే సహకార సంఘాలు

**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్ 10** నిరుపేదలు, రైతుల ఆర్థిక ప్రగతిని పెంచు కునేందుకు సహకార సంఘాలు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాసహకార అభివృద్ధికమిటీ ఆధ్వర్యంలో సహకార సంఘాల కార్యకలాపాల పని తీరును అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్తో కలిసి సంబంధిత శాఖల నూతన సహకార సంఘాలఏర్పాటు ఆవశ్యకతను సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,సహకార సంఘాల పరిధిలోని వివిధ వృత్తి కుటుంబాలను బలోపేతం చేసేందుకు గ్రామస్థాయిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, రైతుసేవా సహకార సంఘాలు,పాల ఉత్పత్తుల సహకార సంఘాలు, మత్స్య సహకారసంఘాలు,కల్లుగీతకార్మిక సంఘాల ద్వారా విస్తృత సేవలు అందించాలన్నారు. గ్రామీణప్రాంతప్రజలకుమరింత సేవలందించ డానికి మరిన్ని సహకార సంఘాల ఏర్పాటు చేయాలన్నారు.రైతు ఉత్పత్తి కేంద్రాలను ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పరిధిలో ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకతను అధికారులతో



జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

సమీక్షిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలనుసరించి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వివరించారు. ప్రాథమికవ్యవసాయ సహకార సంఘాలు వ్యాపార పరిధి అవకాశాలను మరింత పెంచుకొని స్వయం సమృద్ధి సాధించాలని తద్వారా రైతులు, గ్రామీణ ప్రజలకు మరింత సేవలందించవచ్చునని అభిప్రాయం వ్యక్తంచేశారు. మత్స్యసహకార సంఘాలు,పాల ఉత్పత్తుల సహకార సంఘాలు వ్యాపార పరిధిని పెంచుకొని సంబంధిత వృత్తి గ్రామీణ ప్రజలకు మరింత సేవలందించవలసిన అవసరంఉందన్నారు. ఈసమావేశంలో జడ్పీ డిప్యూటీ సీఈవో సరిత, జిల్లాసహకారశాఖఅధికారి రాజేందర్ రెడ్డి,జిల్లా వ్యవసాయ అధికారి రామారావు నాయక్, జిల్లా మత్స్యశాఖ అధికారి రాణా ప్రతాప్, పశుసంవర్ధన శాఖ అధికారి రాధా కిషన్,నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్, విజయ డైరీ అధికారి సత్యనారాయణ, డిసిసిబి అధికారి అశోక్, సహకార శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏడో రోజు విజయవంతంగా కాంగ్రెస్ పార్టీ పాదయాత్రలు

## గ్రామాల్లో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమాలు

## కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి







**కాటారం,ఏప్రిల్ 10 నవభూమి ప్రతినిధి:**కాటారం మండలంలోని గుండ్రాతుపల్లి,జాదురావుపేట, వీరాపూర్,మల్లారం,రఘుపల్లి గ్రామాలలో ఏఐసీసీ ,టీపీసిసి ఆదేశాల మేరకు గురువారం రోజున తెలంగాణ రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సూచన మేరకు జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొని గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించారు.గ్రామ వీధుల్లో తిరుగుతూ జై బాపు, జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ యొక్క సందేశం ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి తో పాటు గా ఎస్సీ సెల్ నాయకులు,ఎస్టీ సెల్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని

## ప్రారంభించిన కొడకండ్ల ఏఎంసి చైర్మెన్

**పాలకుర్తి నవభూమి ఏప్రిల్ 10** పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్వినిరెడ్డి ఆదేశాల మేరకు..జనగామ జిల్లా దేవరుప్పుల మండలం రామరాజు పల్లి గ్రామంలో కొడకండ్ల ఏఎంసి చైర్మెన్ నల్ల ఆండాలు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎంసి చైర్మెన్ నల్ల ఆండాలు మాట్లాడుతూ..రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని,దళారులను నమ్మి రైతులు మోసపోవద్దనే ఉద్దేశంతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని,కొనుగోలు కేంద్రంలోని ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల అభ్యున్నతి కృషి చేస్తుందని,ధాన్యం కొనుగోల్లలో అవకతవకలు లేకుండా చూడాలని,రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని,దళారులను నమ్మి మోసపోవొద్దని,వాతావరణంలో వస్తున్న మార్పుల దృష్ట్యా అధికారులు త్వరగా ధాన్యాన్ని కొనుగోల్లను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పురుషోత్తం కృష్ణ,నాయకులు దాసగాని తుకారం,బోయిని రాజు,బోయిని భాస్కర్,ఉప్పునూతల సురేష్,బోయిని లింగయ్య,ఉప్పునూతల అయోధ్య,బోయిన చిన్న లింగయ్య,మాదారం యాదగిరి,కొప్పుల


కొడకండ్ల ఏఎంసి చైర్మెన్ నల్ల ఆండాలు



ఉప్పలయ్య,బోయిన బాలకృష్ణ,బోయిని నరసయ్య,నంద్యాల రాఘవరెడ్డి,ఐకెపి సభ్యులు ఏపీఓ,వివో,కాంగ్రెస్ నాయకులు,అధికారులు, గ్రామ కార్యకర్తలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు వాటర్ ప్యూరిఫై అందజేత

**మహాముత్తారం ఏప్రిల్ 10 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని యామనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు ఐత తిరుపతి మిత్రుడు హైదరాబాద్ గివ్ ఫర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు పీవీ. అరుణ్ విద్యార్థులకు దాదాపు 20 వేల రూపాయల విలువైన వాటర్ ప్యూరిఫై అందజేశారు. గ్రామీణ ప్రాంత పాఠశాలకు సేవ చేయటం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.



# గిరిజనులకు మంత్రి పదవి ఇవ్వాలి

**పాలకుర్తి నవభూమి ఏప్రిల్ 10** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో గిరిజనులకు మంత్రి పదవి ఇవ్వాలని గిరిజన బంజారా వివిధ సంఘాల ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడి కార్యక్రమానికి ముందస్తుగా గిరిజన సంఘాల నాయకులను గురువారం పోలీసులు ముందస్తూగా అరెస్టు చేసి పాలకుర్తి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బంజారా హక్కుల పోరాట సమితి అధ్యక్షులు బానోతు మహేందర్ నాయక్ మాట్లాడుతూ..అక్రమ అరెస్టులకు భయపడేదిలేదు,బంజారా జాతి కోసం అందరిని ఏకం చేసి నిరంతరం పోరాడుతూనే ఉంటామని, ఈ సందర్భంగా జై బంజారా, జై సేవాలాల్ అంటూ హెచ్చరించారు.



## చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు భూసేకరణపై గ్రామసభ





**కాటారం,ఏప్రిల్ 10 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం జాదురావుపేట గ్రామ పంచాయతీ లో చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు లో బాగంగా కాలువల నిర్మాణం కొరకు కావల్సిన 45 - 39 గుంటల భూ సేకరణ కొరకు గురువారం రోజున అధికారులు జాదురావు పేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. ఆదివారం పేట,గుమ్మల్లపల్లి,ఒడిపిల వంచ,వీరాపూర్, రఘుపల్లి,జాదురావుపేట గ్రామాల రైతులకు సంభందించి భూ నిర్వాసితుల నుండి భూ సేకరణలో బాగంగా కాలువల నిర్మాణం కొరకు అభ్యంతరాలను స్వీకరించారు. సర్వే సిబ్బంది,రెవిన్యూ అధికారులు, పంచాయతీ అధికారులు సంయుక్తంగా గ్రామసభ నిర్వహించారు. గ్రామసభలో కాలువల నిర్మాణంలో భాగంగా భూమి కోల్పోతున్న బాధితుల నుండి అభ్యంతరాలు స్వీకరించారు. భూమి కొల్పోతున్న రైతులు మాకు వేరే చోట భూమి ఇవ్వాలని,భూమి కోల్పోయిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని అధికారులకు మొర పెట్టుకున్నారు. అభ్యంతరాలను పరిశీలించి పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని అధికారులు బాధితుల కు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటారం మండల తహసీల్దార్ నాగరాజు,ఎస్డిసి కార్యాలయ సిబ్బంది, ప్రత్యేక నాయబ్ తహశీల్దార్,ఇరిగేషన్ ఏఈఈ, సిబ్బంది,గిర్దావర్,సీనియర్ అసిస్టెంట్,రెవిన్యూ సిబ్బంది,పంచాయతీ కార్యదర్శులు,భూ నిర్వాసితులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంఆర్ఓని మర్యాద పూర్వకంగా కలిసిన రేషన్ డీలర్ల సంఘం

**పాలకుర్తి మండల రేషన్ డీలర్స్ సంఘం అధ్యక్షుడు బానోతు చాత్రు**

**పాలకుర్తి నవభూమి ఏప్రిల్ 10** జనగామ జిల్లా పాలకుర్తి మండల నూతన ఎంఆర్ఓగా బాధ్యతలు స్వీకరించిన ఎం. నాగేశ్వర చారిని,మండల రేషన్ డీలర్ల సంఘం సభ్యులు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మండల రేషన్ డీలర్స్ సభ్యులు బానోతు చాత్రు,శాతపురం డీలర్ ఏలూరి యాకన్న,సోమేశ్వర్, రామస్వామి,సోమన్న,దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మార్సీని సందర్శించిన ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులు

**మహాముత్తారం ఏప్రిల్ 10 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలో ట్వినింగ్ ఆఫ్ స్కూల్స్ కార్యక్రమంలో భాగంగా బోర్లగూడెం, నిమ్మగూడెం, కొర్లకుంట, నర్సింగాపూర్ గ్రామాల ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రంను సందర్శించారు. మండల విద్యా వ్యవస్థను నడిపించే మానవ వనరుల కేంద్రంలో వివిధ ప్రత్యేకతలను తెలుసుకున్నారు. అనంతరం కస్తూరిబా గాంధీ పాఠశాల , మోడల్ స్కూల్ ( ఆదర్శ పాఠశాల)లను సందర్శించి డిజిటల్ విద్యాబోధనను, పాఠశాలలో ఉన్న సౌకర్యాలను చూడడం జరిగింది. అలాగే ఆయా పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల సలహాలు సూచనలు తీసుకున్నారు. అనంతరం మహాముత్తారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి పాశం సంజీవరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థినీ, విద్యార్థులకు అన్ని రకాలైనటువంటి వసతులు ప్రభుత్వం సమకూరుస్తుందని, పాఠ్యపుస్తకాలతో పాటు, రాత పుస్తకములు, రెండు జతల దుస్తులు, రుచికరమైనటువంటి మధ్యాహ్న భోజనం, డిజిటల్ విద్యా బోధన అనుభవజ్ఞులైనటువంటి ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులచే విద్య బోధన జరుగుతుందన్నారు. మహముత్తారం కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు లావద్యా ప్రకాష్ మాట్లాడుతూ.. మండలంలో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా గవర్నమెంట్ పాఠశాలలో విద్యాబోధన జరుగుతోందని, తల్లితండ్రులు తమ పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తే అన్ని రకాలైనటువంటి విద్యాపరమైన సర్వతోముఖాభివృద్ధి జరుగుతుందన్నారు. కాబట్టి విద్యార్థిని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్చాలని, చేర్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు రాజశేఖర్రావు, పాపయ్య,






కృష్ణమోహన్, శ్రీలేఖ, రవీందర్, రాంసింగ్, దేవి సింగ్, మంజుల, మౌనిక, రఘుపతి రెడ్డి, జయ మధుకర్ రావు, ఫిజికల్ డైరెక్టర్ జ్యోతి తో పాటు స్థానిక పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య జన్మదిన వేడుకలు

- తరలివచ్చిన ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, మహిళలు
- శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి , మంత్రులు, ఎమ్మెల్యేలు





**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్10** హనుమకొండ,కనకదుర్గకాలనీలోనివరంగల్ ఎంపీ క్యాంపు కార్యాలయంలో పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. వరంగల్ ఎంపీ పుట్టినరోజు సందర్భంగా పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతి నిధులు,కార్యకర్తలు,అభిమానులు,యువత, మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు క్యాంపు కార్యాలయంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యను పుష్పగుచ్చాలు, పూల మాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## కేంద్ర ప్రభుత్వం పెట్రోల్,డీజిల్, గ్యాస్ ధరల పెంపుకు నిరసన

**పాలకుర్తి నవభూమి ఏప్రిల్ 10** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలకు నిరసనగా రాజీవ్ చౌరస్తాలో నిరసన చేసిన సిపిఎం పార్టీ మండల నాయకులు. ఈకార్యక్రమంలో జిల్లా సీపీఎం నాయకులు సోమయ్య, ముస్కు ఇంద్రా రెడ్డి, మాసంపెల్లి నాగయ్య,మల్లేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

